# ఆఖరి తప్పు

మాచిరాజు కామేశ్వర రావు

ఆగకుండా ఐదోసారి కాలింగ్‌బెల్ బజర్ నొక్కాడు శేఖర్.

మెరుపుగా తలుపు తీసింది సువర్చల.

తిన్నగా బాత్‌రూంలోంచే రావడం ఏమో చీర వంటికి చుట్టబెట్టుకుని వుంది. ఆచ్ఛాదనలేని భుజాల మీద, వీపుమీద ముత్యాల్లా మెరుస్తున్న నీటి బిందువులు.

"రెండు నిముషాలు ఆగలేరా? ఏ బాత్‌రూంలోనో వుంటేనే కదా తలుపు తీయడం ఆలస్యం అయ్యేది. ఆమాత్రం అర్థం చేసుకోలేరూ?" గిరుక్కున వెనక్కి తిరిగి బెడ్‌రూంలోకి వెళ్లిపోయింది.

శేఖర్ గుండెలు మండిపోతున్నాయి.?

ఒంట్లో రక్తం అంతా బుసబుస పైకి ఎగదన్నుకు వచ్చినట్లుగా ఎర్రబడ్డ మొహం!



పళ్ళ బిగువున కోపం నిగ్రహించుకుని సోఫాలో కూలబడి బూట్‌లేస్‌లు విప్పుకోసాగాడు.

సువర్చల చీర కట్టుకుని ఫ్రిజ్ వాటర్ గ్లాసులో ఒంపుకొచ్చింది.

జోళ్ళగూడులోకాక తలుపు పక్కనున్న ఆమె హేల్స్ శేఖర్ కళ్ళల్లో పడనే పడ్డాయి.

"ఎక్కడికో వెళ్లినట్లున్నావ్" గ్లాసు అందుకుంటూ ఆమె కళ్ళల్లోకి సూటిగా చూసాడు శేఖర్.

"నేనెక్కడికి వెళ్తాను?" ప్రశ్నతోనే సమాధానం చెప్పి వెళ్లి బెడ్‌రూంలో వున్న డ్రెసింగ్ టేబుల్ ముందు కూర్చుని జడ విప్పుకుంది సువర్చల.

లాగిపెట్టి ఆమె దవడ బద్దలయ్యేలా కొట్టాలనిపించింది శేఖర్‌కు.

ఎంత తేలిగ్గా అబద్ధం చెబుతోంది.

బెడ్‌రూంలోకి వెళ్లి పాంట్ వూడదీసి లుంగీ చుట్టబెట్టుకున్నాడు.

"మరి నీ చెప్పులు తలుపుపక్కనే వుంటేనూ?"

అద్దంలో సువర్చల ఉలిక్కిపడడం స్పష్టంగా కనిపించింది

"మా అమ్మకి వ్రాసిన లెటర్ పోస్టుబాక్స్‌లో వేయడానికి సందుచివరదాకా వెళ్లాను" చేతిలో దువ్వెన అద్దం ముందు పడేసి అర్జంటు పనివున్నదానిలా వంటింట్లోకి వెళ్లిపోయింది.

చన్నీళ్ళ ఒంటిమీద పోసుకుంటున్నా నిప్పులు కుమ్మరిస్తున్నట్టుగా వుంది శేఖర్‌కి.

తల పగిలిపోయే ఆలోచనలు.

ఇంట్లోనే పెట్టె సిగరెట్లు ఆ పాటికే ఊదేసాడు. డబుల్ కాట్ మీద సువర్చల పక్కన ముళ్ళమీద పడుకున్నట్లుగా వుంది శేఖర్‌కి. ఆమె చీర కొంగు తగిలినా కంపరం పుట్టేలా వుంది. మంచంమీద జరిగి పడుకున్నాడు.

ఎక్కడికీ వెళ్లలేదంటూ అబద్ధం ఎందుకు?

ఇది అక్షరాలా నిజం.

సువర్చల తప్పు చేసింది.

తను ఏ పరిస్థితుల్లో అలా చేసింది?

ఎందుకు చేసింది?

తెలుసుకోవాలి.

మాటల్లో తను బయటపడదు. చాలా తెలివైంది.

స్నానం అయిందనిపించి పోర్టికోలో కుర్చీ వేసుకుని ఏదో పత్రిక చేతిలో పట్టుకుని కూర్చున్నాడు.

"కాఫీ తాగుతారా?" గుమ్మందాకా వచ్చింది సువర్చల.

"ఈరోజు కొత్తగా అడుగుతున్నావేం?"

రెండు నిముషాల్లో కప్పులో కాఫీ తెచ్చింది.

"నువ్వు తెచ్చుకోలేదేం?"

"తాగాలని లేదు" లోపలికి వెళ్లిపోయింది.

కుతకుత లాడిపోయాడు శేఖర్.

వేడివేడి కాఫీ సువర్చల మొహాన కొట్టాలనిపించింది

రోజూ ఆ వేళకి ఇద్దరూ పోర్టికోలో కుర్చీలు వేసుకుని కబుర్లు చెప్పుకుంటూ కాఫీ తాగుతారు.

ఈరోజు తను సువర్చల కోసం రెండో కుర్చీ బయటకు తేలేదు.

సువర్చల తనకోసం కాఫీ తెచ్చుకోలేదు.

అయినా ఏ మొహం పెట్టుకుని తనముందు కూర్చుని కాఫీ తాగుతుంది.

తను ఏ తప్పు చేయకపోతే అలా మొహం చాటు చేసుకుని తిరగాల్సిన అవసరం ఏం వుంది?

దొంగను దొంగతనం చేస్తున్నప్పుడే పట్టుకోవాలి.

శేఖర్‌కి తను చూసిందంతా భ్రమ అయితే బాగుండనిపిస్తోంది.

ఈ యథార్థాన్ని భరించే శక్తి తన గుండెకి వుందా?

పిచ్చెక్కిపోతుందేమో అనిపించేలా నొప్పితో బద్దలయిపోతుంది తల!

తను చూసింది సువర్చలనే.

తన కళ్ళు తనని మోసం చేయవు.

వెయ్యిమందిలో కూడా సువర్చల నడక చూసి పోల్చుకోగలడు తను.

ఆమె బేరం కుదరక ఆటో వదిలేసుకున్న ఆటోవాడు కూడా చెప్పాడు.

ఆమె రైల్వేస్టేషన్ దగ్గర శివాలయంకి ఆటో మాట్లాడిందని.

ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలి?

శేఖర్ మనసంతా చేదుగా వుంది



మధ్యాహ్నం చూసిన మలయాళం సినిమాలోని పసందైన దృశ్యాలేమీ అతని కళ్ళకి కనిపించడంలేదు.

ఆరోజు శనివారం రెండుగంటలకల్లా బ్యాంకు అయిపోయింది. గాయత్రిలో ఘాటైన మళయాళం సినిమా ఆడుతోందన్న వార్త తెలిసి ఆగలేకపోయాడు.

అటువంటి సినిమాలంటే సువర్చలకి మంట.

"చూపించేవాళ్ళకి సిగ్గు లేకపోతే చూసేవాళ్ళకయినా వుండాలి!" అంటుంది. రోడ్డుమీద అటువంటి వాల్‌పోస్టర్లు కనిపిస్తేనే.

అందుకే ఇంటి వాళ్ళింటికి ఫోన్‌చేసి సువర్చలని లైన్‌లోకి రమ్మన్నాడు.

"ఇయర్ ఎండ్ దగ్గర పడులోంది కదా! పని చాలా వుంది. సాయంత్రం రోజులా ఇంటికొస్తాను" అన్నాడు సువర్చల మాట్లాడడానికి అవకాశం ఇవ్వకుండా ఫోన్ పెట్టేస్తూ.

సినిమా పూర్తిగా ఎంజాయ్‌చేసి ఇవతలకి వచ్చాడు.

టైం అయిదయింది.

మెయిన్‌రోడ్డుమీదకు వచ్చాడు.

"హలో శేఖర్ ఇంకా ఇంటికి వెళ్లలేదా! టీ తాగుదాం రండి" ఆఫీసర్ అమర్‌నాథ్ శేఖర్ భుజంమీద చేయి వేసాడు.

ఇద్దరూ ఎదురుగా వున్న రెస్టారెంట్‌లోకి వెళ్లారు.

అమర్‌నాథ్ దోశ తిన్నాడు.

రెండు ఇడ్లీలు లాగించాడు.

కూల్‌డ్రింక్ కబుర్లు చెప్పుకుంటూ చప్పరించాడు.

టీమాత్రం తాగిన శేఖర్ బిల్లు చెల్లించాడు.

"బైబై సీయూ అన్నట్లు రేపు సండే అయినా ఇయర్ ఎండ్ వర్క్ చేయడానికి అందరం వస్తున్నాం! ప్రమోషన్‌కి దగ్గరలో వున్న మీలాంటి సీనియర్ క్లర్క్ వస్తే బావుంటుంది? " చెప్తుండా రండి అని చెప్పీచెప్పనట్లుగా చెప్పి శ్రీకంఠం థియేటర్ వైపు వెళ్ళిపోయాడు అమర్‌నాథ్.

సినిమాకి, హోటల్‌కి జేబులోనున్న పాతిక రూపాయలు ఖర్చయిపోగా ఉదయపెట్టిన [illegible] రూపాయి చిల్లర వుందో లేదో చూసుకుంటూ ఇవతలకి వస్తున్న శేఖర్ ఉలిక్కిపడ్డాడు.

ఎదురుగా ఉన్న ఇంద్రలోక్ లాడ్జి మెట్లు హడావుడిగా దిగి వస్తోంది సువర్చల.

తన కళ్ళని తనే నమ్మలేకపోయాడు.

ఇంట్లో వుండాల్సిన సువర్చల ఈ టైంలో లాడ్జిలోంచి ఇవతలకి రావడం ఏమిటి?

అంతకుముందే చూసిన మళయాళం సినిమా అసభ్య దృశ్యాలన్నీ కళ్ళముందు కదిలి సెగలు పుట్టిస్తున్నాయి.

సువర్చల పమిట చెంగుతో మొహం తుడుచుకుంటూ ఆటో బేరం చేస్తోంది.

గోల్డ్‌స్పాట్ కలర్ చీర, తను దసరాకి కొన్నది!

బేరం కుదరలేదేమో మరో ఆటో మాట్లాడుకుని వెళ్ళిపోయింది.

ఆ క్షణం నుంచే శేఖర్ బుర్ర తిరిగిపోతోంది.

గుండెలు మండిపోతున్నాయి.

సువర్చల లాడ్జికి ఏం పని వుండి వచ్చింది.

ఫ్రెండ్స్ ఎవరైనా కలవాలనుకుంటే తనతోపాటురావచ్చు.

పచ్చిమిరపకాయలు కొనుక్కోవాలన్నా వీధిలోకి తనని కూడా రమ్మనే సువర్చల తనకి చెప్పకుండా లాడ్జికి ఎందుకు వచ్చినట్లు?

ఎడతెగని ఆలోచనలతో స్టేషన్ మీది ఓవర్ బ్రిడ్జి ఎప్పుడు దాటాడో అతనికే తెలియదు.

తను అడగకుండానే సువర్చల లాడ్జికి వెళ్లిన విషయం చెబుతుందని ఏదో మూల ఆశ!

అయితే ఇంట్లో కొచ్చిన అర నిముషంలోనే ఆ ఆశ ఆవిరైపోయింది.

తను ఉత్తరం పోస్టు చేయడానికి తప్పించి ఎక్కడికీ వెళ్లలేదని చెప్పేసింది సువర్చల.

"నాకు ఆకలిగా లేదు. మీరు ఎప్పుడు వడ్డించమంటే అప్పుడు వడ్డిస్తాను" తలకి అమృతాంజనం మర్దన చేసుకుంటూ గుమ్మం దగ్గరకొచ్చింది సువర్చల.

ఆలోచనలో పడి శేఖర్ టైం చూసుకోనేలేదు.

పక్కింటి టీవీలోంచి హిందీ వార్తలు వస్తున్నాయి.

సువర్చలకి సమాధానం ఏమీ చెప్పకుండా కుర్చీ లోపలికి తెచ్చుకుని టీవీ ఆన్‌చేసాడు.

సువర్చల నిశ్శబ్దంగా బెడ్‌రూంలోకి వెళ్లిపోయింది.

కళ్లు టీవి మీదున్నా ఆలోచనలు ఎక్కడో!

ఇంగ్లీషు వార్తలయ్యాక టీవీ కట్టేసి కొంచెం పెరుగు అన్నం తినేసి తలుపులన్నీ వేసుకున్నాడు శేఖర్.

రోజూ టీవీలో ఇంగ్లీషు వార్తలయ్యాక ఓవర్ బ్రిడ్జి దాటుకుని స్టేషన్‌కి అవతలివైపు బంకు దగ్గర పది నిముషాలు నిలబడి సిగరెట్ కాల్చుకుని ఇంటికి రావడం అలవాటు.

ఆరోజు ఎక్కడికీ వెళ్లాలనిపించలేదు.

వేడెక్కిన బుర్రతో ఇంట్లోనే పెట్టె సిగరెట్లు ఆ పూటకే ఊదేసాడు.

డబుల్ కాట్ మీద సువర్చల పక్కన ముళ్ళమీద పడుకున్నట్లుగా వుంది శేఖర్‌కి.

ఆమె చీర కొంగు తగిలినా కంపరం పుట్టేలా వుంది. మంచంమీద ఈ వైపుకి జరిగి చేయి క్రిందకు వ్రేలాడేసుకుని పడుకున్నాడు.

ఆ రాత్రి కంటిమీద కునుకులేదు.

మర్నాడు భోజనం కాగానే పదకొండుకల్లా డ్రెస్ వేసుకున్నాడు శేఖర్.

ఉదయం నుంచీ సువర్చలతో ఒక్క మాట కూడా మాట్లాడలేదు.

"ఆదివారం కదా ఈ టైంలో ఎక్కడికి ప్రయాణం" డైనింగ్ టేబుల్ తుడుచుకువచ్చింది సువర్చల.

"ఇయరెండ్ దగ్గర పడుతోంది కదా బోలెడు పని"

"ఆఫీసర్లకైనా చెల్లదు" సువర్చల గొంతులో వంగ్యం.

"సాయంత్రం ఐదుదాటాక వస్తాను" బూట్స్ వేసుకోవడానికి బద్ధకంవేసి ఆకుచెప్పులు వేసుకుని ఇవతలకి వచ్చాడు శేఖర్.

బ్యాంక్‌లోపని మీద మనసు లగ్నం కావడంలేదు.

రాత్రి బొత్తిగా నిద్రలేకపోవడంతో ఇసుక పోసుకున్నట్లుగా భగభగలాడుతున్నాయి కళ్లు.

"అలా వున్నారేం? ఒంట్లో బాగోలేదా" లంచ్ అయ్యాక అడిగాడు ఆఫీసర్ అమర్‌నాథ్.

"కొద్దిగా తలనొప్పి"

"ఒంట్లో బాగాలేకపోతే ఎందుకు వచ్చారు. సండే కంపల్సరీగా రావాలని లేదుకదా? వెళ్లిపోండి. రెస్టు తీసుకోండి"

శేఖర్ ఇల్లు చేరేసరికి నాలుగయింది.

ఇంటికి తాళం.

శేఖర్ ఉలిక్కిపడ్డాడు.

గబగబా ఓవర్ బ్రిడ్జి దాటి ఆటో ఇంద్రలోక్ లాడ్జికి మాట్లాడుకున్నాడు.

అతను ఇంద్రలోక్ లాడ్జి దగ్గర ఆటో దిగుతూంటే అప్పుడే లాడ్జిలోంచి ఇవతలకి వచ్చి ఆటో ఎక్కుతోంది సువర్చల.

ఉస్సూరుమన్నాడు శేఖర్.

చూస్తుండగానే సువర్చల ఎక్కిన ఆటో రైల్వేఫీడర్స్ రోడ్‌లో దూసుకుపోయింది.

దొంగను పట్టుకోవడంలో విఫలం అయిన పోలీస్ మనసులా వుంది శేఖర్ మనసు.

నీరసంగా అడుగులో అడుగు వేసుకుంటూ అరగంటకి ఇల్లు చేరుకున్నాడు.

పట్టుచీరలో ఎదురొచ్చింది సువర్చల.

ఎంతో హుషారుగా వుంది. "జానకి వదినగారి అమ్మాయి పెద్దమనిషైందిట. పేరంటానికి వెళుతున్నాను. ఓ గంటలో వచ్చేస్తాను. కాఫీ ఫ్లాస్క్‌లో పోసి వుంచాను"

శేఖర్ జవాబు చెప్పేలోగా ఇవతలకి వచ్చిన ఇంటావిడతో గలగల కబుర్లు చెబుతూ వెళ్లిపోయింది సువర్చల.

నడిరోడ్డుమీద సువర్చల జుట్టు పట్టుకు కొట్టాలన్నంత కోపంగా వుంది శేఖర్‌కు.

తమ తప్పేం లేకపోయినా విధివశాత్తు భర్తను పోగొట్టుకున్న అభాగినులు ఇలువంటి పేరంటాలకి అనర్హులు.

భర్త చాటున నీచాతి నీచమైన తప్పులు చేసేవాళ్లు పట్టు చీరకట్టుకుని తలనిండా పూలు చేతినిండా గాజులతో వుండే ముత్తయిదువ అంటూ కాళ్లు కళ్లకద్దుకుని అక్షింతలు వేయించుకుంటారు పిచ్చి జనం.

విరక్తిగా నవ్వుకున్నాడు శేఖర్.




## వేలెడు


"ఏరా వెధవా? వేలెడులేవు?? నామీద అన్నీ అబద్ధాలే చెప్తున్నావట"

"అందుకు సంతోషించాలి సార్. నిజాలు చెప్తే మీ పరువే పోతుంది"

"??హా??"

—ఎం.వి.కిరణ్ కుమార్ (విజయవాడ)



## నీరు

"అదేంట్రా నీరు? అలా అన్నీ అబద్ధాలే చెబుతావ్??"

"నిజం నిప్పులాంటిది అంటారు కద్సార్? అందుకని"

బి.ఎల్.కె.వి.భాస్కరరావు (పాలి





## ఎలా

"మన ప్రేమ విషయం చెప్పగానే మీ నాన్నగారు మన పెళ్ళికి ఒప్పుకున్నారా? నిజంగానా? ఎలా ఒప్పించావ్?!" ఆనందంగా అడిగింది సరోజ.

"ఏముందీ.,.. నువ్వు ఓ యాభైవేలు కట్నం తెస్తావని చెప్పాను. అంతే" చల్లగా చెప్పాడు అసలు విషయం గాంధీ.

—సాయిగంగాధర్ చామర్తి(విజయవాడ)

వీధి తలుపు వేసుకుని స్నానానికి వెళ్లాడు.

షవర్ కింద పదినిముషాలపాటు తలవంచాక కొద్దిగా తలనొప్పి తగ్గింది.

బీరువాలోంచి ఇస్త్రీ లుంగి తీసుకుంటుంటే సువర్చల చీరలమీద గ్రే కలర్ హాండ్ బ్యాగ్ కనిపించింది.

తను హైదరాబాద్ ట్రైనింగ్‌కి వెళ్లినప్పుడు కొన్నది

సువర్చల లాడ్జి నుంచి ఇవతలకి వస్తున్నప్పుడు ఆమె భుజానికి ఆ బ్యాగ్ వేలాడుతోంది.

ఆ బ్యాగ్ జిప్‌లాగి చూసాడు శేఖర్.

లోపల ఏవో బిల్లులు నాలుగైదు పది రూపాయల నోట్లు కొద్దిగా చిల్లరతోపాటు ఏదో కవరు!

కవరు మీద తన పేరుంది.

తనకి లెటర్ ఏదో వచ్చినట్లు సువర్చల చెప్పనేలేదు.

ఆత్రుతగా కవరులోంచి గులాబీ రంగు కాగితం బయటకు తీసాడు.

ముత్యాలు పొందికగా సర్దినట్లున్న దస్తూరి.

కింద సంతకం చూసాడు.

శ్రీలత

ఉద్వేగం పట్టలేక గబగబా ఉత్తరం చదవడం ఆరంభించాడు.

శేఖర్ డియర్,

నేను గుర్తున్నానా. నిన్ను చూసి అప్పుడే నాలుగేళ్లవుతుందంటే నమ్మాలనిపించడంలేదు. అసలు నిన్ను చూడకుండా ఇన్నేళ్లు ఎలా వుండగలిగానో నాకే అర్థం కావడంలేదు. శేఖర్ నిజంగా ఆ లక్ష్మీ కాలేజ్ డేస్ మర్చిపోలేంకదూ! ఇన్నేళ్ళూ జరిగిందంతా స్వప్నంగా మారి మళ్ళీ మనం కాలేజీ స్టూడెంట్స్‌గా కలుసుకోగలిగితే ఎంత బాగుంటుందన్న మధురమైన ఊహ! శేఖర్ ఆరోజు నీకు గుర్తుందా! ఎప్పటిలా నాకు ఎకౌంటెన్సీ చెప్పడానికి మా ఇంటికి వచ్చావ్. అయితే మధ్యాహ్నమే మా తాతగారి ఆరోగ్యం బాగోలేదని పెద్దిగ్రాం వచ్చి మా వూరు వెళ్లిపోయారు అమ్మానాన్న! నువ్వు వచ్చినందుకు సంతోషం ఒంటరిగా నీతో గడపాలంటే సిగ్గు భయం. నువ్వు మాత్రం ఎంతో హుషారుగా ధైర్యం చెప్పావ్. మరువలేని మరపురాని మొదటి ముద్దును ప్రసాదించావ్. ఎంతో అనుభవజ్ఞుడిలా స్వర్గ సుఖాలు చవి చూపించావ్. మానసికంగా ఏనాడో నీ దానిని అయిననేను ఆరోజు శారీరకంగా కూడా నీదానిని అయిపోయాను. శేఖర్ నువ్వు ఉద్యోగం రాగానే మంచి కట్నం ఇచ్చిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నావని తెలియగానే నిజంగా చచ్చిపోవాలనిపించింది. నాకు నెల్లాళ్లపాటు తిండితిప్పలు లేకుండా శవంలా తయారయ్యాను. ఆరునెలలకుగానీ మామూలు మనిషి కాలేకపోయాను. నాకు పెళ్లి చేసుకోవాలనిపించలేదు. ఆ బెంగతోనే నాన్న పోయాడు. అనంతపురం వెళ్లిన కొత్తలో ఇంటి అడ్రస్ ఇస్తూ లెటర్ రాసావు. పెళ్లయ్యాక పూర్తిగా మానేసావ్. నీకిష్టంలేని పని నేను చేయలేనని నీకు తెలుసు. అందుకేనేనూ మానుకున్నాను. మా తమ్ముడిని ఇంజనీరింగ్ కాలేజీలో చేర్పించడానికి అనుకోకుండా అనంతపురం వచ్చాను. నీకోసం రెండురోజులు ఇంద్రలోక్ లాడ్జిలో వుంటున్నాను. నీ నుంచి నేనేమీ హక్కులు కోరను. నన్ను మరో ఇల్లు నాకోసం ఏర్పాటు చేయమని కోరను. అమ్మను పోషించుకోవడానికి తమ్ముడిని చదివించుకోవడానికి నాన్న పుణ్యాన దొరికిన క్లర్కు ఉద్యోగం వుంది. నీనుంచి కోరేది సుఖం జీవితంలో నీతో ఒకేఒక సారి పంచుకున్న ఆ సుఖం మరోసారి రుచి చూపించవూ! ఇలా బరితెగించి వ్రాస్తున్నానని నామీద అసహ్యపడవుగా!

నీమీద ప్రమాణం చేసి చెబుతున్నాను. నాలుగేళ్ల క్రితం నన్ను నేను నీకు అర్పించుకున్న తరువాత ఈరోజువరకూ నిప్పులా వున్నాను. కాకతాళీయంగా ఇక్కడికి వచ్చాను కనుక నిన్ను కలవాలనుంటున్నాయి నా మనసు, వయస్సు. నన్ను నమ్ము. ఈ శరీరాన్ని నీకు తప్ప మరెవరికీ అర్పించుకోలేను. ఈ జన్మకి

—నీ

శ్రీలత

శేఖర్ ఉత్తరం ముగించేసరికి కాలింగ్‌బెల్ మోగింది.

కవరు చప్పున ఆ బ్యాగ్‌లోకి తోసేసి బీరువా తలుపుమూసి వెళ్లి వీధి తలుపు తీసాడు.

సువర్చల పేరంటం నుంచి తిరిగి వచ్చింది.

వస్తూనే వీధి తలుపు మూసి శేఖర్ మొహం మీద ముద్దుల వర్షం కురిపించింది.

"ఏమిటిది అసహ్యంగా ఈ పనులు" భార్యను విదిలించి కొట్టాడు శేఖర్.

సువర్చల చిన్నబుచ్చుకోలేదు. బాధపడలేదు.

ప్రేమగా శేఖర్ మొహాన్ని తన గుండెలకి అదుముకుంది. "నిజంగా మావారు బంగారుకొండ! నాకు తెలుసు మీరు నా ఒక్కరివారేనని! అయినా ఏమూలో అనుమానం రెండురోజులుగా నరకం అనుభవిస్తున్నాను'

"నాకేం అర్థం కావడంలేదు" తన భుజం చుట్టూ వున్న ఆమె చేతులు తోసేస్తూ అన్నాడు శేఖర్.

లోపలికెళ్లి పర్సులోంచి శ్రీలత వ్రాసిన ఉత్తరం తీసుకువచ్చింది సువర్చల.

అప్పుడే ఆ ఉత్తరం చదువుతున్నట్లుగా మొహంలో భావాలు కనబడకుండా జాగ్రత్త పడుతూ మరోసారి ఆ ఉత్తరం చదివాడు శేఖర్.

తనుచేసిన తప్పుకి సాక్ష్యం లేదు!


అయినా సువర్చల తనని ఇంకా ఇంతగా ఎలా ప్రేమించగలుగుతోంది.

సాక్ష్యం లేకపోయినా తప్పు చేసిందన్న అనుమానం కలగగానే ఆమె పీక నులిమేయాలనేంత ఆవేశం వచ్చింది తనకి.

"ఆ ఉత్తరం పట్టుకుని నిన్న ఆ లాడ్జికి వెళ్లాను. ఆవిడ ఎక్కడికో బయటకు వెళ్లిందట. రూమ్‌కి తాళం వుంది. మళ్లీ మీరు వచ్చే వేళవుతుందని ఇంటికొచ్చేసాను" శేఖర్ జుట్టు సవరిస్తోంది సువర్చల.

శేఖర్ నిశ్శబ్దంగా వింటున్నాడు.

"మళ్ళీ ఈరోజు మధ్యాహ్నం మూడింటికి వెళ్లాను.






హుష్...

"మీ ఆవిడ ఓ మోస్తరుగా వుంటుందంటావేంట్రా? ఇంత అందంగా, రంభలా వుంటేను!"

"హుష్ అరవకు.. ఆవిడ మా ఆవిడకాదు... పనిమనిషి"

"..."

—సాయిగంగాధర్



ఆ అమ్మాయే తలుపు తీసింది. 'పెళ్లయిన పరాయి మొగాళ్లకి ఇటువంటి ఉత్తరాలు వ్రాయవచ్చా' అని గుమ్మంలో నిలబడే అడిగాను. తను లోపలికి వచ్చి కూర్చోమంది. సిగ్గనేదే లేని నువ్వు అసలు ఆడదానివేనా ? అని మొహం మీదే అడిగాను. కుర్చీలో కూర్చుంటూ 'మిమ్మల్ని మీరు కంట్రోల్ చేసుకోండి' అంది. ఆవిడ మంచినీళ్ళ గ్లాసు అందిస్తూ. ఏ భార్య అయినా భర్త పరాయి ఆడదానికి సర్వసంపదలూ అమర్చినా బాధపడ దంతగా ఆ సుఖం అందిస్తే బాధపడుతుందని పెళ్లిపెటాకులులేని నీలాంటి బరితెగించిన ఆడదానికేం తెలుస్తుంది" అన్నాను. మంచినీళ్లు తాగాక ఆవిడ చాలా ఓపిగ్గా నా తిట్లన్నీ భరించింది" నవ్వింది సువర్చల.

శేఖర్‌కి చెమటలు పోస్తున్నాయి. తను ఇన్నేళ్లుగా తనలోనే దాచుకున్న తప్పు భార్యకు తెలిసిపోయింది. తనకి తెలుసు. భర్త చేసిన అటువంటి తప్పును ఏ భార్య క్షమించదు. కానీ విచిత్రంగా సువర్చల హాయిగా నవ్వేస్తూ ప్రేమగా తనని దగ్గరకు తీసుకుంటోంది.

"నీ శాపనార్థాలకి ఆవిడ జవాబేమిటి?" అడగకూడ దనుకుంటూనే అడిగాడు.

"ఆ శేఖర్ ఎవరో వేరట. ఇంటి నెంబర్ 220 వేయడానికి బదులు 20 వేసిందట. కాకతాళీయంగా మీ పేరు శేఖర్ కావడంతో నేను అపార్థం చేసుకున్నాను. పొద్దున తను ఆ శేఖర్ కోసం ఫస్ట్‌రోడ్డు అంతా తిరిగిందట. అంతను రెండేళ్ళక్రితమే వైజాక్ వెళ్లిపోయాడట. ఆవిడ ఈరోజు వెంకటాద్రిలో హైదరాబాద్ వెళ్లిపోతుంది!" గట్టిగా శేఖర్ పెదవులు చుంబించింది సువర్చల.

గుండెలమీద నుంచి పెద్ద బరువు దించినట్లుగా వుంది శేఖర్‌కి.

తప్పును ఇంతగా అసహ్యించుకునేభార్య తప్పు చేసి వుంటుందని అనుమానించిన తన సంకుచిత స్వభావానికి సిగ్గుపడ్డాడు శేఖర్.

"మిమ్మల్ని అనుమానించినందుకు సారీ అండీ పదండి భోంచేద్దాం" శేఖర్ చేయి పట్టుకుని లేపింది సువర్చల.

ఇంగ్లీషువార్తలు కాగానే అలవాటుగా ఇవతలకు వచ్చాడు శేఖర్.

ఓవర్‌బ్రిడ్జి దాటి అవైపుకి వెళ్లలేదు.

ఈవైపునున్న మీటర్‌గేజ్ ప్లాట్‌ఫారంమీదకు నడిచాడు.

వెంకటాద్రి రాబోతున్నట్లుగా ఎనౌన్స్‌మెంట్ జరుగుతోంది.

శేఖర్ కళ్లు శ్రీలత కోసం వెదుకుతున్నాయి.

ఓవర్‌బ్రిడ్జి కింద చీకట్లో చేతిలో సూట్‌కేస్‌తో శ్రీలత.

శేఖర్‌ని చూడగానే ఎవరో పరాయి మనిషిని చూసినట్లుగా చూపు మరల్చుకుంది శ్రీలత.

"ఎలా వున్నావు శ్రీలతా?" ముందు తనే పలకరించాడు శేఖర్.

"నువ్వెందుకు వచ్చావ్? పెళ్ళయిపోయాక ఇలా పెళ్లాలకు తెలియకుండా పరాయి ఆడవాళ్ళను కలసుకోవడానికి రావడం సిగ్గుగాలేదు."

శేఖర్ తల దించుకున్నాడు. "నీకు థాంక్స్ చెబుదామని"

"ఎందుకు"

"మా శ్రీమతితో ఆ శేఖర్ ఆ శేఖర్ కాదని అబద్ధం చెప్పినందుకు"

"అబద్ధం చెప్పినంత మాత్రాన చేసిన తప్పు ఒప్పయిపోదుగా"

"అందుకే ప్రత్యేకంగా నీకోసంగతి చెప్పాలని వచ్చాను. తెలిసీ తెలియని వయసులో ఏదో జరిగిపోయింది. ఇంకెప్పుడూ ఇటువంట తప్పు చేయకు. నాకు ఉత్తరాలు రాయద్దు. మా సంసారం ప్రశాంతంగా సాగనీయ్" చేతులు రెండు జోడించాడు.

శ్రీలత కంట్లో నలక పడినట్లుగా కొంగుతో కళ్ళు తుడుచుకుంది.

"నీతో చేసింది నా మొదటి తప్పు. పెళ్లయిపోయిన నిన్ను రమ్మంటూ ఉత్తరం వ్రాయడం నా ఆఖరి తప్పు! నా తప్పు నేను తెలుసుకునేలా చేసిన నీ శ్రీమతికి నేను కృతజ్ఞురాలిని. నీ మనసులో శ్రీలత జ్ఞాపకాలంటూ ఏమూలైనా వుంటే ఈ క్షణంలోనే శాశ్వతంగా చెరిపేసుకో!" రైలు ప్లాట్‌ఫారం మీదకొస్తున్న శబ్దంలో ఆమె మాటలు అస్పష్టంగా వినిపించాయి శేఖర్ చెవులకి.

ఆమెను రైలెక్కించడానికి ఆమె చేతిలోని సూట్‌కేస్ అందుకోబోయాడు శేఖర్.



## ఏవోయ్

"కష్టపడకుండా వచ్చిన డబ్బు ఎవరి దగ్గరా నిలవదటోయ్"

"ఏం నీ డబ్బుగానీ పోయిందా ఏంటి"

"ఆ"

—వి.మురళీకృష్ణ (ఒంగోలు)

*

## సెక్యూరిటీ

"ఈవిడ లక్ష రూపాయలకి లోన్ అప్లయి చేసింది కదా? సెక్యూరిటీగా ఏం పెట్టింది?"

"రెండు లక్షలకి కొనుక్కున్న వాళ్ళాయన్ని సార్"

"హా"

—పి.ఎస్.కుమారి (అమలాపురం)

"వద్దు నాకు వీడ్కోలు ఈరోజు చెప్పవద్దు. ఏనాడో చెప్పేశావనుకో. వెళ్లిపో" సూట్‌కేస్‌తో చురుగ్గా అడుగులువేసి రిజర్వుడు కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కేసింది శ్రీలత.


రైలు ఆగివున్న రెండునిముషాలపాటు తన మొహం శేఖర్‌కి చూపించడం ఇష్టంలేనిదానిలావిండో తలుపులు రెండూ వేసేసుకుంది శ్రీలత.

భారంగా నిట్టూర్చి స్టేషన్ బైటికొచ్చాడు శేఖర్.

చీకట్లో ఎదురుగా శివాలయం.

"శ్రీలతతో చేసిన తప్పే నా జీవితంలో ఆఖరి తప్పు కావాలి? అందుకు తగ్గ మనోనిగ్రహం నాకు ప్రసాదించు స్వామీ!" గుడికేసి రెండు చేతులు జోడిస్తూ వేడుకున్నాడు శేఖర్.

*






## ఛఛ

"నేను మా ఆవిడ్ని పెళ్ళికాక ముందు ముద్దెట్టుకున్నా. మరి నువ్వో"

"ఛఛ మీ ఆవిడ్ని నేనెందుకు ముద్దెట్టుకుంటారా?"

—ఇరుకుల్ల శ్రీధర్ (మంచిర్యాల)

